TELTEL/12233

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 74 గురువారం, జనవరి 09 2025 , పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## ఏపీ ప్రజల ప్రేమ
# అభిమానానికి కృతజ్ఞతలు

### : ప్రధాని నరేంద్ర మోదీ

**అమరావతి** :ఏపీ ప్రజల ప్రేమ, అభిమానానికి ప్రధాని నరేంద్ర మోదీ కృతజ్ఞ తలు తెలిపారు. విశాఖపట్నంలో ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. అంతకు ముందు సిరి పురం సెంటర్ నుంచి కాలేజీ వరకు ఏపీ సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో



పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు, నక్కలపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు, కృష్ణ పట్నం ఇండస్ట్రియల్ నోడ్‌కు శంకుస్థాపనలు చేశారు. అలాగే, గుంటూరు-బీబీనగర్ రైల్వేలైన్ డబ్లింగ్ పనుల కు, గుత్తి-పెండేకల్లు రైల్వేలైన్ డబ్లింగ్ పనులకు శంకుస్థాపన చేసి.. చిలక లూరిపేటలో ఆరు లైన్ల బైపాస్‌ను జాతికి అంకితం చేశారు. అలాగే, ఏపీలోని 17 రోడ్డు ప్రాజెక్టులకు, తిరుపతి జిల్లాలో క్రిస్ సిటీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. క్రిస్ సిటీతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కన ున్నాయి. తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ..బహిరంగ సభలో ప్ర ధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.


## సింగరేణికి స్పెషల్ క్యాంపెన్ 4.పురస్కారం
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బలరామ్ స్వీకరణ




**హైదరాబాద్ :** హైదరాబాద్ పరిస రాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన స్పెషల్ క్యాంపెన్ 4. లో ఎ క్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది.ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో లభించింది.

## మే 1 తర్వాతే కొత్త
# ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

### : టీజీపీఎస్సీ



**హైదరాబాద్ :** కొత్త ఏడాదిలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఇప్పట్లో కొత్త నోటిఫికేషన్లు లేవని టీజీపీఎస్సీ చెప్పకనే చెప్పింది. మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31వ తేదీలోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీలపై కసరత్తు చేసి మే 1 నుంచి నోటిఫికేషన్లు ఇస్తామని పేర్కొంది. నోటిఫికేషన్లు జారీ అయ్యాక 6 నుంచి 8 నెలల లోపు ఉద్యోగాల భర్తీ చేపడుతామని స్పష్టం చేసింది.ఇక గ్రూప్ -3కి సంబంధించి ప్రాథమిక కీ విడుదల చేసింది టీజీపీఎస్సీ. జనవరి 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఇక గ్రూప్ -2 ప్రాథమిక కీ కూడా మరో రెండు రోజుల్లో విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పని చేస్తున్నట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

# కింగ్ ఫిషర్ బీర్ల నిలిపివేత..
## బిర్యానీ బీర్ల ప్రోత్సాహానికేనా..?

### : హరీశ్‌రావు



**హైదరాబాద్ :** తెలంగాణలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్లు అమ్మకాలు నిలిపి వేస్తున్నట్టు యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.తెలంగాణకు కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ తీసుకున్న నిర్ణయం అనేక ప్రశ్నలకు తావిస్తోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ బకాయిలు చెల్లించలేదని యూబీఎల్ పేర్కొంది. బీర్ల విక్రయాలు నిలిపివేస్తే ప్రీమియం బ్రాండ్లు కింగ్ ఫిషర్, హీనెకెన్‌కు అంతరాయం కలుగుతుంది. స్థానిక బ్రాండ్లు బూమ్ బూబ్ బీర్, బిర్యానీ బీర్ల ప్రోత్సాహానికి చేస్తున్న ప్రయత్నమా..? బిల్లుల చెల్లింపులో ప్రత్యేక ప్రాధాన్యతల వల్ల ఈ పరిస్థితి తలెత్తిందా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం సీనియారిటీ ఆధారంగా బిల్లులను క్లియర్ చేసేది అని హరీశ్‌రావు గుర్తు చేశారు.ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ధరల విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడం వల్ల తెలంగాణలో కంపెనీ నిర్వహణ నష్టాలు పెరిగాయని.. అందువల్ల, తెలంగాణ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి సరఫరాలను వెంటనే నిలిపి వేయాలని యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ నిర్ణయించింది.

## మహిళల శరీరంపై కామెంట్ చేసినా
# లైంగిక వేధింపే అవుతుంది

### : కేరళ హైకోర్టు




**కొచ్చి:** మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా.. అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు.మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని, ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు.కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది.

# అదో లొట్టపీస్ కేసు..
## వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి..

### కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏసీబీ కేసుకు సంబంధించి.. అదో లొట్టపీస్ కేసు.. వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లా డారు .ఇవాళ వక్తలు మాట్లాడుతూ.. ఒక మాట అన్నారు.. ఇబ్బందేదో ఉందన్నారు. మనకు నిజంగా ఇబ్బంది ఏమీ ఉంది. కేసీఆర్ పార్టీ పెట్టిన రోజున ఉండే ఇబ్బందులతో పోల్చితే.. ఇది ఇబ్బందే కాదు.. అదో లొట్టపీస్ కేసు.. వాడొక లోట్టపీస్ ముఖ్యమంత్రి.. చేయగలిగేదేమీ లేదు.. ఇబ్బంది లేదు. కేసీఆర్ ఆనాడు కడుపు మాడ్చుకొని తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ జైత్రయాత్రనో.. కేసీఆర్ శవయాత్రనో అని కూర్చున్న ఇబ్బంది ఇబ్బంది.

## స్వయం సహాయక సంఘాలకు
# సోలార్ పవర్ ప్లాంట్ లు ఉప ముఖ్యమంత్రి భట్టి

**మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ..**
**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి**
**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**
**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు**
**జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**


**హైదరాబాద్ :**రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటును ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధ



వారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురే ఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించు కుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు భట్టి.

# కెటిఆర్ విచారణకు న్యాయవాదికి అనుమతి
## ఆడియో,వీడియో రికార్డింగ్ కు నో హైకోర్టు

**హైదరాబాద్ :** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో హైకోర్టు తీర్పుతో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు కేటీఆర్. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ విచారణకు లాయర్‌ను అనుమతించాలని కోరుతూ లంచ్ మోహన్ పిటిషన్ దాఖలు చేశారు దీనిని హైకోర్టు అనుమతించింది. ఈ పిటిషన్‌పై మధ్యాహ్నం విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి కీలక ఆదేశాలు ఇచ్చారు . . అదే సమయంలో లైబ్రరీ



రూంలో కెటిఆర్ లాయర్ కూర్చునేందుకు హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ ఓగదిలో, లాయర్ మరో గదిలో ఉండాలని హైకోర్టు సూచించింది.ఆడియో, వీడియో రికార్డింగ్ చేయరాదని కోరింది.ఇక కెటిఆర్ కు ఎసిబి విచారణలో ఏమైనా అభ్యంతరాలుంటే కోర్టుకు రావొచ్చన్న హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. అలాగే రేపు జరిగే విచారణకు కెటిఆర్ హాజరకావాలని కూడా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం..
# ఫస్టియర్‌లో నో ఎగ్జామ్స్



**అమరావతి** :ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్‌లో ఇక మీద పరీక్షలు ఉండవని ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి ఏపీలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలనుతొలగించనున్నట్లు బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు.

బోర్డు కేవలం సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. 2025-26 ఇంటర్ ఫస్టియర్‌లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందని అభిప్రాయపడ్డారు.

# ఆయన అనుమతితోనే డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేశాం.. ఈడీ విచారణలో కీలక వివరాల వెల్లడి



**హైదరాబాద్ :**ఈ కేసులో ఇప్పటికే ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను చేర్చగా.. రోజురోజుకూ దర్యాప్తును ముమ్మరం చేస్తున్నాయి. ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఏసీబీ, ఈడీ దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను చేర్చగా.. రోజురోజుకూ దర్యాప్తును ముమ్మరం చేస్తున్నాయి. తాజాగా.. ఈడీ ఎదుట బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. మాజీమంత్రి కేటీఆర్‌ను విచారించే ముందే వీరిని విచారించడం వల్ల వివరాలు బయటపడుతాయనే ఉద్దేశంతో ముందుగా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ ఎంక్వయిరీకి పిలిచింది. వీరి విచారణ ద్వారా కీలక అంశాలను బయటకు తీయొచ్చని అధికారులు భావించారు. దాంతో విచారణకు హాజరైన బీఎల్ఎన్ రెడ్డిపై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించి ంది. అనుమతులు లేకుండా రూ. 55 కోట్ల రూపాయలు ఎఫ్ఈఓకి ఎలా బదిలీ చేశారని ఈడీ బీఎల్ఎన్ రెడ్డిని ప్రశ్నించింది. దీనికి ఆయన బదులిస్తూ.. అరవింద్ కుమార్ ఆదేశాలతో ఎఫ్ఈఓకి డబ్బులు బదిలీ చేశామని తెలిపారు. తమకున్న పరిధిలోని డబ్బులు బదిలీ చేశామని వెల్లడించారు. తమ పైస్థాయి అధికారి పర్మిషన్ తీసుకొని డబ్బులు బదిలీ చేసినట్లు తెలిపారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు చెప్పారు. రూ. 46 కోట్లను విదేశీ మారక ద్రవ్య రూపంలో చెల్లించినట్లు ఒప్పుకున్నారు. అలాగే.. రెండో దశ రేసింగుకు ఆటంకం లేకుండా ఉండేందుకే ఇలా డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని బీఎల్ఎన్ రెడ్డి తెలిపారు. రెండో దఫాకు అడ్వాన్స్ పేమెంట్ చెల్లించకపోతే రద్దయ్యే అవకాశం ఉందని, రేసింగ్ సక్రమంగా నిర్వహించేందుకే అదే ఉద్దేశంతో డబ్బులు చెల్లించినట్లు చెప్పారు. ఏఎస్ నెక్ట్స్ మొదటి దఫా రేసింగ్ నిర్వహించిందని, ఆ తరువాత భాగస్వామ్యం నుంచి తప్పుకుందన్నారు. కంపెనీ తప్పుకోవడంతో హెచ్ఎండీఏ డబ్బులు చెల్లించిందని తెలిపారు. మరోవైపు.. ఈడీ, ఏసీబీ విచారణలు కొనసాగుతుండగా బీఆర్ఎస్ కేడర్‌లో టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. ఇప్పటికే హైకోర్టు తీర్పు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వ్యతిరేకంగా వచ్చింది. ఇప్పుడు మరోసారి కేటీఆర్‌కు ఈడీ, ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈసారి ఆయన తప్పకుండా హాజరు కావాల్సి ఉంది. ఈ క్రమంలో తమ నాయకుడు అరెస్టు తప్పదా అన్న ఉత్కంఠ వారిలో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా.. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.

# దిగ్విజయంగా ముగిసిన వ్యక్తిత్వ వికాస సదస్సు

**ప్రజాప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా,**

**యువత జీవితాలకు దిశా నిర్దేశం చేసిన వక్తలు**
**యువత భవిష్యత్తు సమాజ శ్రేయస్సుకు దిక్సూచికావాలి**
**యువతకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పిలుపు**





విలువలతో కూడిన విజ్ఞానంతో పాటు క్రమశిక్షణతో సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత లక్ష్యాలు సాధనతో యువత సమాజ శ్రేయస్సుకు దిక్సూచికలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ యువతకు పిలుపు నిచ్చారు. డాలర్స్ గ్రూప్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా ఇంపాక్ట్ అధ్వర్యంలో గత రెండు రోజుల పాటు మహతి కళాక్షేత్రంలో చేపట్టిన ఉచిత వ్యక్తిత్వ వికాస సదస్సు బుధవారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ యువతనుద్దేశించి ప్రసంగించారు. సాధించాలనే సంకల్పం ఉంటే అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం సులభతరమన్నారు. విద్యా విజ్ఞానంతో పాటు సామర్థ్యం, నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే యువత ఉజ్వల భవిత సుసాధ్యమన్నారు. విద్యావంతులైన యువతలో నైపుణ్యాలను మెరుగు పరిచి వారి ఉన్నతికి తోడ్పడాలనే లక్ష్యంగా డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్ దివాకర్రెడ్డి మేధస్సు కలిగిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుల ద్వారా శిక్షణ కల్పించడం స్ఫూర్తిదాయకమన్నారు. మరో అతిథి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ జీవితాలను విచ్ఛిన్నం చేసే డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల యువత జాగృత వహించి, మానవీయతా దృక్పథంతో తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఎంతో శ్రమతో బిడ్డల ఉన్నతిని ఆకాంక్షించే తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా యువతీ యువకులు ముందడుగు వేసి ఉత్తములుగా ఎదగి సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. సేవా దృక్పథంతో చేపట్టే ఇలాంటి సదస్సులను యువత సద్వినియోగం చేసుకొని తమ భవిషత్కు పునాదులు వేసుకోవాలన్నారు. అనంతరం సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ భవిషత్లో యువత ఎంతో కీలకమని తెలిపారు. అయితే నేటి ఆధునిక సమాజంలో సోషియల్ మీడియా, డ్రగ్స్, రీల్స్ వంటి యువతను మానసికంగా దెబ్బతీస్తోందన్నారు. వీటి పట్ల యువత జాగృతతో ఉంటూ జీవిత లక్ష్య సాధనలో ముందడుగు వేయాలన్నారు. దేశ ప్రగతిలో స్ఫూర్తిదాతలైన వివేకానంద, ఆదిశంకరాచార్య, రామానుజ, భగత్ సింగ్, సుఖేవ్ వంటి మహనీయుల జీవితాలను ఆదర్శకంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు శ్రీపాదమ్ మాట్లాడుతూ యువత ఉజ్వల భవితకు మార్గదర్శకాలను దిశా నిర్దేశం చేశారు. అనంతరం డాలర్ గ్రూప్ అధినేత డాలర్ దివాకర్రెడ్డి అతిథులును, వక్తలను ఘనంగా సత్కరించి అభినందించారు. యువత భవితను కాంక్షిస్తూ తాము. నేపట్టిన సదస్సు విశేష స్పందన లభించడం అభినందనీయమన్నారు. భవిషత్లో మరిన్ని స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలతో సమాజ హితం కోసం కృషి చేస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు సాగిన వ్యక్తిత్వ వికాస సదస్సుకు ఉమ్మడి చిత్తూరు జిల్లానుంచి అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎగ్జామ్ రద్దు?



**హైదరాబాద్ :**ఇంటర్మీడియట్ పరీక్ష విధానంలో సమూల మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటర్మీడియట్ పరీక్ష విధానంలో సమూల మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటర్ సిలబస్ తోపాటు పరీక్ష విధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు సూచనలు కోరుతూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. ప్రభుత్వం చేపట్టబోయే సంస్కరణలు తెలియజేస్తూ సలహాలు స్వీకరించేందుకు నిర్ణయించింది. ఈ నెల 26 వరకు విద్యార్థులు, విద్యావేత్తల నుంచి సలహాలు స్వీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత ఇంటర్ విద్యావిధానంలో చాలా కాలం నుంచి మార్పులు చేయలేదు. పాత పాఠ్యాంశాలనే బోధిస్తుండటం వల్ల రాష్ట్ర విద్యార్థులు పలు పోటీ పరీక్షల్లో తగినంత ప్రతిభ చూపలేకపోతున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. దీంతో నూతన సిలబస్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింద. ఆధారిత సిలబస్ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాలని భావిస్తోంది. కొత్త పాఠ్యపుస్తకాల తయారీకి ఇప్పటికే సంబంధిత అధ్యాపకులతో కమిటీలను ఏర్పాటు చేసింది. అక్టోబర్ 1న నియమించిన ఈ కమిటీల్లో యూనివర్సిటీల ప్రొఫెసర్లు, డిగ్రీ, జూనియర్ కాలేజీ లెక్చరర్లు ఉన్నారు. సుమారు 14 సబ్జెక్టులపై నియమించిన ఈ కమిటీ సిలబస్లో చేయాల్సిన మార్పులపై సూచనలు, సలహాలిస్తాయి. ఇక 2025–26 విద్యా సంవత్సరం నుంచి కొత్త పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టనున్నారు. అదేవిధంగా పరీక్ష విధానంలోనూ మారు ్పలు తేవాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆర్ట్స్ గ్రూపుల విద్యా ర్థులకు 100 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇకపై వీరికి 80 మార్కులకే పరీక్షనిర్వహిస్తారు. 20 మార్కులను ఇంటర్నల్ అసెస్మెంట్ ద్వారా కేటాయిస్తారు. అంటే విద్యార్థులు పరిశోధన, ప్రాజెక్టు వర్కులు చేయాల్సివుంటుంది. అదేవిధంగా ఎంపీసీ గ్రూపునకు 380 మార్కులకు థియరీ పరీక్షలు ఉంటాయి. ప్రాక్టికల్స్, ప్రాజెక్టు వర్కులకు 120 మార్కులు కేటాయిస్తారు. బైపీసీ గ్రూపులో 370 మార్కులకు పరీక్ష నిర్వహించి, 130 మార్కులను ప్రాక్టకల్స్ కు కేటాయిస్తారు. అదేవిధంగా కీలకమైన ప్రతిపాదన మరొకటి కూడా చేశారు. తొలి సంవత్సర పరీక్షను రద్దు చేసి రెండేళ్లకు కలిపి ఒకేసారి పబ్లిక్ పరీక్ష నిర్వహించనున్నారు. అదేవిధంగా %వీదీఇూజ% కోర్సును కొత్తగా ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. ఈ కోర్సు చదివిన వారు అటు ఇంజనీరింగ్, ఇటు వైద్య కోర్సుల్లో ప్రవేశానికి అర్హత సాధించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. మరోవైపు కోర్సులతోపాటు 26 కొత్త కాంబినేషన్లతో కోర్సులు ప్రవేశపెట్టనున్నారు. కాగా, లాంగ్వేజస్ విషయంలో విద్యార్థులు ఆప్షన్ తీసుకోవచ్చు. దీనికోసం ఆరు ఆప్షన్స్ ప్రవేశపె ట్టనున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సంస్కరణలు కనిపిస్తోంది.

# ఇక తగ్గేదేలే... హైడ్రా దూకుడుకు మరిన్ని అస్త్రాలు




**హైదరాబాద్ :**హైడ్రా కోసమే ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు ప్రత్యేకంగా హైడ్రాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ హైడ్రాకు మరిన్ని అస్త్రాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. హైడ్రా కోసమే ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగర పరిధిలోని అనేక చోట్ల ఉన్న అక్రమ కట్టడాలను హైడ్రా ఇప్పటికే కూల్చివేసింది. వీటిలో ప్రముఖులకు సంబంధించిన అనేక నిర్మాణాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఈ వ్యవహారాలపై అనేక వివాదాలు చెలరేగుతున్నాయి. ప్రముఖ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ తోపాటు ప్రముఖ రాజకీయ నాయకుల నివాసాలు, అపార్ట్మెంట్లు, గెస్ట్ హౌస్లను కూడా హైడ్రా తొలగించింది. ముందుగా నోటీసులు ఇచ్చి వారిని ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతుండగా, అందుకు ముందుకు రాకపోతే వాటిని బలవంతంగా తొలగిస్తున్నారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ మరిన్ని అక్రమ నిర్మాణాలను తొలగించే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కార్యాలయాన్ని ఇప్పటికే సికింద్రాబాద్‌లోని బుద్ధ భవన్‌లో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు, సరస్సులు, డ్రైనేజీ లైన్లు, పార్కులు, మైదానాలను రక్షించడం హైడ్రా బాధ్యత కింద ప్రభుత్వం అప్పగించింది. హైడ్రా అధికార పరిధి హైదరాబాద్, ఓఆర్ఆర్‌తోపాటు మధ్యలో మూడు కమిషనరేట్లను కలిగి ఉన్న ప్రాంతం అంతటా విస్తరించి ఉంది. ఈ క్రమంలోనే భూ వివాదాలకు సంబంధించి కేసులు నమోదు, విచారణను క్రమబద్ధీకరించేందుకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. హైడ్రా భూ కబ్జాదారులు, అక్రమార్కుల ఆస్తులను పాడు చేయడం, ఆస్తుల రక్షణకు సంబంధించి ఇతర అంశాలపై ఇక్కడ కేసులు నమోదు చేయనున్నారు. ఇప్పటివరకు ఈ కేసులన్నీ సాధారణ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరుగుతున్నాయి. దీనివల్ల ఆలస్యం కావడంతో పాటు సకాలంలో నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హైడ్రా కోసం ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైడ్రా కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా కేసులో నమోదు చేసి విచారణ జరపనున్నారు. అనంతరం ఆయా కేసులకు సంబంధించి చర్యలను హైడ్రా తీసుకుంటుంది.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స.. కీలక పథకాన్ని ప్రకటించిన కేంద్ర మంత్రి



**న్యూఢిల్లీ:**కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమా దానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్స నుఅందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడి ంచారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ. 1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలి పారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని..
అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

## ఆర్మీ కెప్టెన్‌గా ఫోజులు.. మహిళల్ని మోసం చేసి లక్షల్లో వసూల్



**లక్నో:** ఒడిశాకు చెందిన 40 ఏళ్ల వ్యక్తి.. ఆర్మీ కెప్టెన్ అని చెప్పుకుంటూ.. మహిళల్ని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలాసోర్ జిల్లాకు చెందిన హైదర్ అలీ అనే వ్యక్తి.. రిలేషన్‌షిప్ పేరుతో మహిళలతో పరిచయం పెంచుకునేవాడు. ఆ తర్వాత వాళ్ల నుంచి లక్షల్లో డబ్బులు వసూల్ చేసేవాడు. పోలీసుల వివరాల ప్రకారం.. తన పేరు హర్తిక్ బిగ్లో అని, ఆర్మీ మెడికల్ కార్ప్స్ ఆఫీసర్‌ను అంటూ అతను పరిచయం చేసుకునేవాడు. ఆడవాళ్లతో పరిచయం పెంచుకున్నాక, ఏవేవో కారణాలు చెబుతూ వారి నుంచి డబ్బులు లాగేవాడు. డబ్బులు ముట్టిన తర్వాత ఇక అతను తన కమ్యూనికేషన్ ముగించేవాడు. ఆ తర్వాత మరో లొకేషన్‌కు వెళ్లి కొత్త టార్గెట్లను వెతికేవాడు అని తెలుస్తోంది. మహిళల్ని బెదిరించి వసూల్ చేసిన డబ్బుతో చాలా విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడు. అయితే లక్నోలో ఓ మహిళ పరిచయం అయిన తర్వాత సీన్ మారింది. అతనిపై పోలీసు ఫిర్యాదు ఇవ్వడంతో .. ఆ వ్యక్తి నాటకాలు బయటపడ్డాయి. హైదరాబాద్, కేరళ, కర్నాటక, బెంగాల్ రాష్ట్రాల్లో హైదర్ అలీ సెక్యూర్టీ సంస్థల్లో పనిచేశాడు. ప్రతి సిటీలోనూ
అతను మహిళల్ని వంచించినట్లు తెలుస్తోంది. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఫోటోలను అతను ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్స్‌లో పోస్టు చేసేవాడు. ఇండియన్ కమాండో హార్దిక్, ఆర్మన్‌బిగ్లో, ఆర్మీబెగ్లో, సోల్జర్స్3889 పేర్లతో అతను ప్రొఫైల్స్ క్రియేట్ చేశాడు. ఆర్మీ దుస్తులు, త్రీస్టార్ ఫ్లాప్స్, ఆర్మీ బీరెట్, ఫేక్ ఆధార్ కార్డు, ఆర్మీ క్యాంటీన్ కార్డు లాంటి వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతనికి ఏమైనా క్రిమినల్ రికార్డు ఉందా లేదా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తనతో శారీరక సంబంధం పెట్టుకుని, డబ్బులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తి పేర్కొన్నట్లు పోలీసు అధికారి నిపున్ అగర్వాల్ తెలిపారు. మతాన్ని చెప్పకుండానే అందరితో పరిచయం పెంచుకున్నట్లు తెలిసింది. అతని కాల్ రికార్డులను పరిశీలిస్తున్నారు. నలుగురు మహిళలతో లింకు ఉన్నట్లు నిందితుడు అలీ చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.

## భారత్‌లో వన్‌ప్లస్ 13 సిరీస్ ఫోన్లు లాంచ్.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



**హైదరాబాద్ :**టెక్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వన్ ప్లస్ 13 ఫోన్‌ను భారత్‌లోకి వచ్చేశాయి. మంగళవారం నిర్వహించిన వింటర్ లాంచ్ ఈవెంట్‌లో తన ఫ్లాగ్ షిప్ ఫోన్ వన్‌ప్లస్ 13 సంస్థ గ్రాండ్‌గా లాంచ్ చేసింది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వచ్చిన తొలి స్మార్ట్ ఫోన్ ఇది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.82 అంగుళాల క్వాడ్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, వెనుకవైపు 50 ఎంపీ 50 ఎంపీ అల్ట్రావైడ్, 50 ఎంపీ ట్రైప్రిజమ్ టెలిఫొటో కెమెరాలు ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో 100 వాట్ సూపర్‌వూక్ ఫాస్ట్ ఛార్జింగ్, 50 వాట్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది. వన్‌ప్లస్ 13 ఫోన్ స్టోరేజ్ వేరియంట్ ప్రారంభ ధర రూ. 69,999, స్టోరేజ్ మోడల్ ధర రూ. 76,999గా నిర్ణయించారు. ఇక 24ధర రూ. 89 ,999గా ఉంది. ఈ ఫోన్లు అమెజాన్ సహా ఇతర ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో జనవరి 10 నుంచి ఈ ఫోన్లు అందుబాటులోకి రానున్నాయి. ఇక ఐసీఐసీఐ బ్యాంక్ కార్డ్ ద్వారా రూ. 5 వేలు ఆఫర్ పొందొచ్చు. అదేవిధంగా రూ. 7వేల వరకూ అదనపు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉన్నాయి.

## ఆ పేరుకు కళంకం తేవడం నాకు ఇష్టం లేదు : తమిళనాడు సీఎం

**తమిళనాడు :**అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ అంశాన్ని అడ్డంపెట్టుకుని కొందరు సభ్యులు మాటిమాటికి అన్నా యూనివర్సిటీ పేరు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. యూనివర్సిటీలో విద్యార్థినిపై జరిగిన దారుణం ఎవరికీ ఆమోదయోగ్యం కాదని, అది దారుణమని వ్యాఖ్యానించారు. 'సభలో చాలామంది సభ్యులు ఒక యూనివర్సిటీ పేరును ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారు. కానీ నేను ఆ యూనివర్సిటీ పేరును ప్రస్తావించదల్చుకోలేదు.



నేను ఆ పేరుకు కళంకం తేవాలనుకోవడం లేదు. ఎందుకంటే ఈ సభలో ఉన్నవారిలో చాలామందిని తయారు చేసింది ఆయనే. ఆ భావోద్వేగంతో నేను ఆ పేరును పక్కన పెడుతున్నా. చెన్నైలో విద్యార్థినిపై జరిగిన ఘటనను ఎవరూ ఆమోదించరు. విద్యార్థినిపై లైంగిక దాడి కరమైన చర్య' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'సభలోని సభ్యులంతా లైంగిక దాడి ఘటనపై మాట్లాడారు. ఒక్కరు తప్ప మిగతా అందరూ నిజమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని చెడుగా చూపించడమే ఆ ఒక్క సభ్యుడి పని. కానీ నేను ఒక్కటే చెబుతున్నా. మా ప్రభుత్వం బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుంది. నేరం జరిగిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయకపోయినా, అతడిని కాపాడే ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాన్ని నిందించవచ్చు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసినా, వేగంగా విచారణ చేయిస్తున్నా ప్రభుత్వాన్ని నిందించడమనేది రాజకీయ ప్రయోజనాల కోసమే' అని స్టాలిన్ ఆరోపించారు. అన్నా యూనివర్సిటీలో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థినిపై గణశేఖరన్ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు క్యాంపస్ భవనం వెనుకాల తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నిందితుడు చూశాడు. ఆమె స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఘటనపై

# లడ్డూ తయారీ కేంద్రం తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్



**మనప్రజాప్రతినిధి/రాజన్నాసిరిసిల్లతేదీ 08, జనవరి :**శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం విప్, కలెక్టర్ తదితరులు లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్టోర్ రూం, లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు, నెయ్యి, తయారీ విధానం, పరిసరాలు తనిఖీ చేశారు. రోజు ఎంత నెయ్యి వినియోగిస్తున్నారు, ఎన్ని లడ్డూలు రోజు సిద్ధం చేస్తారు? ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారో ఆరా తీశారు. లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలని, భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రోగుల సౌకర్యార్థం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో వీధిలైట్లు



**ప్రజా ప్రతినిధి రేణిగుంట మండలం :** గడిచిన కొద్దిరోజులుగా రేణిగుంట ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రోగుల భద్రతకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వీధిలైట్ల ఏర్పాటు చేసిన రేణిగుంట టిడిపి నాయకులు. ఏర్పాట్లు అనంతరం స్థానిక ప్రజలు, ఆస్పత్రి సిబ్బంది ఎమ్మెల్యే బొజ్జలు సుధీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# హాస్టల్ నిర్మాణ పనులు పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



**మన ప్రజా ప్రతినిధి నాగుల్ గిద్ద మండల్ జనవరి/8/ :**నాగలిగిద్ద మండల కేంద్రమైన నూతనంగా ఏర్పాటు చేస్తున్న కస్తూరిబా గాంధీ హాస్టల్ భవనా నిర్మాణ పనులను స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి బుధవారం పరిశీలించారు ఈ సంద ర్భంగా ఆమె పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు ఆమె వెంట పిఎసిఎస్సి చైర్మన్ శ్రీకాంత్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుం డె రావు పటేల్ మాజీ జెడ్పిటిసి రూప్ సింగ్ తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.నారాయణ



**మనప్రజాప్రతినిధి :**ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ లెవెల్ మల్టీస్టేక్ హెూల్డర్ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పేడు లోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.నారాయణ గారు మాట్లాడుతూ బాల్య వివాహాలను అడ్డుకునేందుకు అన్ని డిపార్ట్మెంట్ల వారు సమిష్టిగా కృషి చేయాలన్నారు. 2024 జనవరి నుంచి నవంబర్ వరకు ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ ఏరియాలో 67 బాల్య వివాహాలను అడ్డుకోవడం జరిగింది. 149 మంది బడిబయట పిల్లలను బడిలో చేర్పించడం జరిగింది. 49 మంది బాల కార్మికులను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడం జరిగింది. అన్ని డిపార్ట్మెంట్ల నుంచి మరింత సహకారం లభిస్తే ఇంకా మంచి ఫలితాలను సాధించవచ్చు అని ఈ సందర్భంగా కె.నారాయణ గారు తెలియజేశారు. ఈ సమావేశంలో సిడిపిఓ కృష్ణ మంజరి గారు మాట్లాడుతూ కిషోరి వికాసం గురించి అంగన్వాడీ కార్యకర్తలకు, ఎంఎస్కే లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మంజూష, ఏర్పేడు మండల కోఆర్డినేటర్లు శిరీష, సుభాష్ చంద్రయ్య, సిబ్బంది వెంకటేష్, మురగయ్య, సుమలత, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మొదలగువారు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే

## చట్టరీత్యాచార్యులు:సత్తుపల్లి ఎం వి ఐ ఎం శ్రీనివాసరావు




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 08 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో 18 సంవత్సరాల లోపు( మైనర్లు) వారు వాహనాలు నడపకూడదు . వాహనాలు నడిపే వారికి లైసెన్స్ తప్పనిసరి. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారి లైసెన్స్ రద్దు చేస్తాం. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. జనవరి ఒకటి నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సిగ్నల్ లైట్లు ,హెల్మెట్, సీట్ బెల్ట్ గురించి వివరించారు.

అతివేగం అనర్థానికి దారితీస్తుంది అన్నారు.18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొంది వాహనము నడపాల్సి ఉంటు ందన్నారు.ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్, కళాశాల ప్రిన్సిపల్ వెంక టేశ్వరరావు, అధ్యాపకులు ఓడల మధుకర్, రాంబాబు, నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలు




**మన ప్రజా ప్రతినిధి ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్ రాజ్ కుమార్ జనవరి8 :**మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్ లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థుల కు రోడ్డు పైన ఉండే సిగ్నల్స్ మీద అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ సార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని పిల్లలు ఎవరు బండ్లు నడపగూడదని, అట్లా నడిపినట్లయితే శిక్ష కు గురి కావాల్సి ఉంటుందని విద్యార్థులకు తెలియపర్చడం జరిగింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఆంజనేయులు మరియు సంతోష్ సార్ మాట్లాడు తు విద్యార్థుల కు రోడ్డు సిగ్నల్స్ మీద అవగాహనా కలిగి ఉండాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంజీవయ్య,, జనార్దన్, రుక్మిణి, అరుణ, రాజారత్నం, శ్రీకాంత్ రాధిక, క్రాంతి, జయమ్మ, దుర్గయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జేఏసీ చైర్మన్ రాపోలు నవీన్, బీసీ నేత ధనుంజయ నాయుడు విన్నపం**



**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యమ సమయంలో అనేక ఆటుపోట్లకు గురై, నేడు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడు తున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం చేయూతనందించి ఆదుకోవాలని తెలంగాణ మలిదశ సంఘం చైర్మన్ రాపోలు నవీన్ కుమార్, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు నేరేడుచర్లలో ప్రారంభమైన రెండవ రోజు పాదయాత్ర కార్యక్రమాన్ని వారు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకే ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో కూడిన ఇంటి నిర్మాణంచేసి ఇవ్వాలని అలాగే వయసుతో సంబంధం లేకుండా నెలకు 25 వేల పింఛన్ అందించాలని మరియు అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు ఇచ్చి 10 లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించాలని తాము కోరుతున్నామని, ముఖ్యంగా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో పణిగిరి సీతారామచంద్రస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న 2100 ఇళ్లలో ఉద్యమకారులకు 200 ఇండ్లు కేటాయించాలని కుటుంబంలో అర్హత కలిగి ఉన్నవారికి

ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు ప్రధానంగా కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇంజమూరి రాజేష్, పెరుమాళ్ళ సతీష్, తక్కెళ్ళ నాగార్జున, చిలకబాబు కొమ్రరాజు వెంకట్ రణపంగ సైదులు రణపంగ శ్రవణ్ ఎండి రఫీ పరికె భరత్ మహమ్మద్ హుస్సేన్ సారెడ్డి సుబ్బారెడ్డి, వల్లం కొండ హరిబాబు షేక్ మీర షేక్ జానీ మామిడి అంజయ్య పోలిశెట్టి రామయ్య కనుకు జోసఫ్ పాల్గొన్నారు

# బీజేపీ, టీడీపీ, జనసేనా నేతలకు, అభిమానులకు "వైకుంఠ ఏకాదశి" ఆహ్వానం



**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి మండలం తేది:10.01.2025, శుక్రవారం,ఉదయం:** 10.00 గం.లకు దర్శనంఅన్నదానం : మధ్యాహ్నం 11.00 గం.లక కు వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకొని కె. వి. బి. పురం మండలములోని కాట్రపల్లి గ్రామం నందు వెలసిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠనాధ స్వామి వారి దేవస్థానం నందు "వైకుంఠ ఏకాదశి మహెూత్సవం" అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగును. 10. 01. 2025 తేది శుక్రవారం ఉదయం "ఉత్తర వైకుంఠ ద్వార దర్శనము" తదుపరి శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాధ స్వామి యొక్క ఉత్సవ మూర్తులను కాట్రపల్లి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించబడును. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ జరుగును. కావున బీజేపీ, టీడీపీ, జనసేనా నేతలు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నాథ స్వామి ని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీస్సులను పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించగలరని మనవవి. కోలా ఆనంద్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి,మరియు ఆలయ కమిటీ సభ్యులు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించిన మిత్ర బృందం



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పోకల నరసింహులు కొన్ని రోజుల క్రితం చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిత్ర బృందం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం కింద 50కేజీ ల బియ్యం బ్యాగులను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారి కుటుంబానికి పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బడే కోల్ రమేష్, ఏరువాడి శివాజీ, గజవెల్లి సుదర్శన్, కుసుంబ శ్రీనివాస్, కరిడపల్లి ప్రవీణ్, జాలిగామ నరసింహారావు తో పాటు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పి అర్ టీ యూ ఆధ్వర్యంలో సర్వీస్ పుస్తకల పంపిణీ


**మన ప్రజా ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి/8/ :**సంగారెడ్డి జిల్లా నగల్ గిద్ద మండలంలో పి అర్ టీ యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మణేయ్య ఆదేశాల మేరకు నగల్ గిద్ద మండల పి అర్ టీ యూ అధ్యక్షులు శేరికర్ రమేష్, ప్రధాన కార్యదర్శి నాగ్ నాథ్ ఆధ్వర్యంలో 2024-25నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా నగల్ గిద్ద ఎం ఇ ఓ మన్మధ కిషోర్, నగల్ గిద్ద కాంప్లెక్స్ హెచ్ ఎం శంకర్ జిల్లా అసోసియేషియాట్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సూర్యకాంత్ జీవన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులు అందజేసిన పోలీస్ కమిషనర్



**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఇటీవల నగరంలోని అపార్ట్మెంట్ లో దొంగతనం ఘటనతో పాటు పలు చోరీ కేసుల్లో నిందుతుడు గుగు లోతు నవీన్ ను పట్టుకోవడంలో చాకచ క్యంగా వ్యవహ రిం చిన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభిన ందించారు. బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోసిసిఎస్ ఏసీపీ సర్వర్, పోలీస్ సిబ్బంది బి.మాంగిత్య, ఎం.గజేంద్రఎస్.శ్రీనివాస్, కె.సుధాకర్ లకు క్యాష్ రివార్డ్ అందజేశారు.

# కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ గా ప్రముఖ న్యాయవాది కె.కవిత శ్రీ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొప్పుల కవిత శ్రీ రెడ్డిని సంస్థ నేషనల్ చైర్మన్ స్వామి కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ గా నియమించారు . గతంలో కవిత శ్రీ రెడ్డి చేసిన సేవలను గుర్తించి వారికి ఈ అవకాశం ఇచ్చినట్లుగా సంస్థ నేషనల్ స్వామి తెలిపారు . తనను నమ్మి , సంస్థలో కీలక భాధ్యతలు అప్పగించినందుకు స్వామికి కృతజ్ఞతలు తెలిపారు . సంస్థ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని , వచ్చే నెల నుంచి జిల్లాల వారీగా కమిటీలు వేస్తామని , వినియోగదారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతులను చేస్తామని నూతనంగా ఎన్నుకోబడ్డ కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ కవిత శ్రీ రెడ్డి పేర్కొన్నారు

# ఘనంగా మైనంపల్లి హన్మంత్ రావు జన్మదిన వేడుకలు

## మైనంపల్లి కి క్రెన్ సహాయంతో భారీ గజమాల వేసి పువ్వుల వర్షం కురిపించి స్వాగతం పలికిన మహిపాల్ రెడ్డి

**మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 08జనవరి :**మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు జన్మదిన వేడుకలను మాజీ సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ నుండి ఉమ్మడి మెదక్ జిల్లాలో పర్యటనలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కావేరి వెంకట్ రెడ్డి లు హైదరాబాద్ నుండి భారీ కాన్వయిలో రావడంతో ముందుగా చిటుకుల మహిపాల్ రెడ్డి మైనంపల్లికి పుష్ప గుచం అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. క్రెన్ సహాయంతో ఏర్పాటు చేసిన భారీ గజమాను వేసి జేసిబి యంత్రంతో పూల వర్షం కురిపించారు. మైనం పల్లి పేరు మీదుగా ప్రతేక పాటలను రచయించి బహువ ంతిగా అందజేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులతో కలిసి మెదక్ జిల్లా మనోహ రబాద్ మండలం కాళ్లకల్ గ్రామ చివరి నుండి మనోహ రబాద్ వరకు పెద్ద సంఖ్యలో కార్యక ర్తలతో బైక్ ర్యాలీ చేపట్టారు. మార్గమ ధ్యలోని కాళ్లకల్ బంగారమ్మ ఆల యంలో



ప్రతేక పూజలు చేశారు. మనోహరబాద్ సభ ప్రాంగణంలో ప్రతేకంగా తయ్యారు చేసిన భారీ కేక్ ను హన్మంత్ రావు కట్ చేసి నాయకులతో సంబరాలు చేసుకున్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనంపల్లి అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని లాంగ్ లివ్ హన్మంత్ అన్న అంటూ నినాదాలు చేశారు.అనంతరం మహిపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమన్ని అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మాడి మండల సోసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు సంతోష్, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు మన్నే ధర్మేందర్ ముదిరాజ్, మైనారిటీ మండల అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావీద్ పాషా, జిల్లా కాంగ్రెస్ నాయకులు నరేన్ రెడ్డి, శ్రీహరి గౌడ్, నూకల రాము యాదవ్, నాగభూషణం, శంకర్, రఘు గుజ్జి, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి గులామ్, ఇర్ఫాన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్షమాపణ చెప్పాలి

బిసాదుల.పవన్ కుమార్



**మనప్రజాప్రతినిధి//నంగునూరు,** కాంగ్రెస్ అధినేత, ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నేత రమేష్ బీదూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నంగునూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నంగునూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండలం మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ లు మాట్లాడుతూ.. బిజెపి నేత రమేష్ బేదూరి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు మహిళ లోకాన్ని అవమానించినట్లేనని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవమానకర వ్యాఖ్యలు వెంటనే వెనక తీసుకోవాలని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఎన్నో సేవలు దేశ ప్రజలకు అందజేశారని, ఇలాంటి గొప్ప కుటుంబంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు.సోనియా గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు ఎవ్వరికీ లేదని, దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబసభ్యులపై విమర్శలు చేసిన చూస్తూ ఊరుకోమన్నారు. అత్యధిక మెజారిటీతో ఎంపీ గా గెలిచి, తొలిసారిగా పార్లమెంటులో అడుగు పెట్టిన ప్రియాంక గాంధీకి బీజేపీ నేత క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, బడుగు సదానందం, సిర్రం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో
రోడ్డు భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సమాజంలో రోడ్డు ప్రమాదాలు నివారణకు.. పాటించాల్సిన నిబంధనలను ప్రజలలోకి తీసుకువెళ్తున్నామన్నారు. గత సంవత్సరం దేశవ్యాప్తంగా 5 లక్షల వరకు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో లక్ష 50 వేల మంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. మిగిలిన వారు అంగవైకల్యంతో బాధపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 50 వేల రోడ్డు ప్రమాదాలు జరిగయన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం కూడా సామాజిక రుగ్మత అన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు.. రోడ్లను దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకొని.. స్వీయ నియంత్రణ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు.

## దుద్దెడ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..**

దుద్దెడ గ్రామంలోని చారిత్రక మహిమాన్విత శైవ క్షేత్రం శ్రీ స్వయంభూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని బుధవారము స్థానిక ఆలయ ప్రాంగణంలో విడుదల చేశారు. శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్టు చైర్మన్ మంచాల శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రముఖులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. జనవరి 24వ తేదీ శకటోత్సవం, జనవరి 25న దిష్టికుంబాలు, రథం ఆలయ ప్రదక్షిణం, మర్నాడు 26 జనవరి ఆదివారం రోజున స్వయంభూవునికి పార్వతీదేవితో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమానికి భారీగా ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అదే రోజు సాయంత్రం నిర్వహించే రథోత్సవంలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని



పిలుపునిచ్చారు. ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ దివంగత గొల్లపల్లి రామచంద్రమూర్తి శర్మ మార్గదర్శకంలో గడిచిన దశాబ్ద కాలంగా ఆలయాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కించడం పట్ల ట్రస్ట్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు అనంతుల నరేందర్ , పబ్బోజు శ్రీనివాస్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు మంచాల చిన్న శ్రీనివాస్, నూనె కుమార్ యాదవ్ , మంచాల కృష్ణమూర్తి, నర్ర దేశాయ్ రెడ్డి, గోనె శ్రీనివాస్, అమిరిశెట్టి వెంకటేశం , పబ్బోజు రాజయ్య, నాయకులు మహదేవ్గౌడ్, గుండెల్లి ఆంజనేయులు, మిద్దె శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము మల్లికార్జున్, పంజ చిరంజీవి, భాస్కర్ గౌడ్, బారాస నాయకులు దోమల ఎల్లం యాదవ్, చిలుముల రామ్మోహన్, బిజెపి నాయకులు మరెపల్లి భూమలింగం గౌడ్, వడ్లకొండ శ్రీహరి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

## ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ - జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండలం మనాల గ్రామంలో వాలిబాల్ టోర్నమెంట్

మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,08, జనవరి
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించినరుపోలీస్ శాఖకు యువతకు సత్సంబంధాలు మెరుగుపర్చలనే ఉద్దేశ్యంతో రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలిబాల్ పోటీలలో క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరుస్తూ జిల్లా,జాతీయ స్థాయిలో రాణించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ....
పోలీస్ శాఖ అనగానే శాంతి భద్రతల పరిరక్షణ ఒక్కటే తప్ప ఇతరత్రా సమస్యలు దూరంగా ఉంటుందనే అనే ముద్ర నుండి సామాజిక రుగ్మతలు రూపుమముతూ ఏదైనా సమస్యలు తలెత్తుతే మేము ఉన్నాం అంటూ శాంతి భద్రతలను సమర్ధవంతగా నిర్వహిస్తూనే ప్రజలకు,యువతకు పోలీస్ సేవలు మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో విన్నూత కార్యక్రమాలు చేపడుతూ జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో డ్రైవింగ్ వచ్చి డ్రైవింగ్ లైసెన్స్ లేని లైసెన్స్ లు అందజేయలనే ఉద్దేశ్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళా నిర్వహించి



గతంలో 100 మంది యువతి యువకులకు లైసెన్స్ అందజేయడం జరిగిందని రెండవ దశలో సుమారు 700 వరకు లైసెన్స్ లు అందిచేలా ప్రణాళిక రూపొందించడం అభినందనియమన్నారు.యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చెస్తూ,జిల్లాలో పోలీస్ శాఖ గంజాయిపై ఉక్కుపాదం మోపుతు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను సన్మార్గంలో నడిపించడానికి జిల్లా కేంద్రంలో డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్య నిపుణులతో కౌన్సెలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు..గ్రామీణ ప్రాంతా యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, ఏఆటలోనైనా గెలుపు,ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలి అన్నారు.ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం మన చెంతకి చేరితుందని అని అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా నైపున్యాభివృద్ధి చేసుకొని చదువు ,క్రీడలపై దృష్టి సారించాలన్నారు.ఎస్పీ గారు మాట్లాడుతూ...జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంలో ఉన్న మానాల గ్రామాన్ని తరచు సందర్శించడం జరుగుతుందని, ఇటీవల కాలంలో మానాల చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,అంతే కాక యువతకు పోలీస్ సేవలు చేరువ చేయాలని, యువత చెడు వ్యాసనాల వైపు దారి మల్లకుండా యువతకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ, స్పోర్ట్స్ మీట్ వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. యువత గంజాయి వంటి మాధకద్రవ్యాల దూరంగా ఉండాలన్నారు.
మానాల గ్రామంలో ఏర్పటు చేసిన మండల స్థాయి వాలిబాల్ పోటీలలో 13 జట్లు పాల్గొననున్నాయి వీరికి పోటీల అనంతరం గెలుపొందిన జట్లు విన్నర్స్.
1.రుద్రంగి స్పోర్ట్స్ క్లబ్ రన్నర్స్. 1.బడి తండా.
విన్నర్స్ మరియు రన్నర్స్ కి బహమతులు మరియు విన్నర్స్ కి 4000 రూపాయలు, రన్నర్స్ కి 2000 రూపాయలు అందించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి గారు బహమతులు అందజేశారు
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ .చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు అశోక్,అంజయ్య, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# చంద్రబాబు, పవన్ ఎలాంటి వారంటే.. బీజేపీ ఎంపీ కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు



**అమరావతి :**ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంపై బీజేపీ ఎంపీ, బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంపై బీజేపీ ఎంపీ, బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు నేతల వల్ల ఏపీ సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తోందన్నారు. చంద్రబాబు మంచి పరిపాలన దక్షుడని, పవన్ మంచి హృదయం ఉన్న నాయకుడని కృష్ణయ్య ప్రశంసించారు.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా విశాఖ వచ్చిన కృష్ణయ్య కూటమి ప్రభుత్వం పనితీరు బాగుందని కితాబిచ్చారు. చంద్రబాబు విజనరీతో సంపద సృష్టించి పేదరికార్ని రూపుమాపాలని తపించే నాయకుడు చంద్రబాబు అంటూ కొనియాడారు. మేధావులు, విద్యావేత్తల్లో చంద్రబాబుపై మంచి అభిప్రాయం ఉందన్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పైనా కృష్ణయ్య ప్రశంసల వర్షం కురిపించారు. మంచి హృదయం ఉన్న నాయకుడిగా పవన్ను కీర్తించిన కృష్ణయ్య పేదలను చూస్తే పవన్ కరిగిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా విశాఖ వస్తున్న ప్రధాని మోదీ రాష్ట్రానికి కీలక ప్రాజెక్టులు ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై ప్రధాని దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.ఈ రోజు విశాఖలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ దాదాపు రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1.85 లక్షల కోట్లతో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఏర్పాటుచేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా విశాఖ రైల్వే జోన్, రైల్వే లైన్లు, రహదారుల పనులకు శంకుస్థాపన చేస్తారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్ వల్ల సుమారు 57 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షా 50 వేల మందిని తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ప్రధాని పర్యటన దృష్ట్యా ఉత్తరాంధ్ర జిల్లాల్లో బుధవారం స్కూళ్లకు సెలవు ప్రకటించారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# మద్యం కేసు సీఐడీ అదుపులో వాసుదేవరెడ్డి?

**అమరావతి :**మూడు రోజుల క్రితం సీఐడీ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందం వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఏపీలోని లిక్కర్ స్కాంలో బెవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ డి.వాసుదేవరెడ్డిని సీఐడీ అదుపులోకి తీసుకున్నట్ల సమాచారం. మూడు రోజుల క్రితం సీఐడీ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందం వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు. హైదరాబాద్లోని రహస్య ప్రదేశంలో వాసుదేవరెడ్డిని విచారణ పేరుతో వేధిస్తున్నారని, ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు బెవరేజస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్గా వాసుదేవరెడ్డి పనిచేశారు. ఎన్నికల సమయంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారే ఫిర్యాదులతో ఎన్నికల సంఘం ఆయనను విధుల నుంచి తప్పించింది. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం కొలువుదీరగానే వాసుదేవరెడ్డి తన పోస్టుకు రాజీనామా చేశారు. విజయవాడలోని తన కార్యాలయం నుంచి కొన్ని ఫైళ్లు తరలిస్తున్నట్లు ఓ ప్రైవేటు వ్యక్తి ఫిర్యాదుతో ఆయనను అదుపులోకి తీసుకుని, హైదరాబాద్ నానక్ రామగూడలోని ఆయన ఇళ్లు, కార్యాలయంలో సోదాలు నిర్వహించి కీలక ఫైళ్లు స్వాధీనం చేసుకున్నారు.ఆ తర్వాత రాష్ట్రం మద్యం స్కాంపై విచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో వాసుదేవరెడ్డి అండర్ గ్రౌండ్లోకి వెళ్లారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ఆగస్టులో వాసుదేవరెడ్డిని అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి. కానీ, అప్పట్లో సీఐడీ ఈ ప్రచారాన్ని తోసిపుచ్చింది. కానీ,
మూడు రోజుల క్రితం వాసుదేవరెడ్డిని అరెస్టు చేశారని, రహస్య ప్రదేశంలో విచారిస్తున్నారని ఆరోపణలు వస్తున్నా సీఐడీ పోలీసులు స్పందించడం లేదు. వైసీపీ ప్రభుత్వంలో పెద్దల పేర్లు చెప్పించాలని వాసుదేవరెడ్డిపై సీఐడీ ఒత్తిడి చేస్తోందని, ఆయన భద్రతపై తమకు అనుమానాలు



ఉన్నాయని వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఏపీలో 2019-24 మధ్య ప్రభుత్వమే మద్యం క్రయ, విక్రయాలు జరిపింది. ఇందులో సుమారు 99 వేల కోట్ల రూపాయల మేర నగదు లావాదేవీలు జరిగాయన, సుమారు 60 వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. రకరకాల బ్రాండ్లను తీసుకువచ్చి, కమీషన్ ఇచ్చిన కంపెనీల మద్యాన్నే అమ్మించారని వాసుదేవరెడ్డిపై అభియోగాలు ఉన్నాయి.

# “మహిళ శరీర నిర్మాణం”పై కామెంట్స్... హైకోర్టు సంచలన తీర్పు!

**అమరావతి :**మహిళల శరీరాకృతి బాగుందని వ్యాఖ్యానించడం.. లైంగికంగా సూచించే మెసేజ్ లు పంపించడం లైంగిక వేధింపులతో సమానమని కేరళ హైకోర్టు వ్యాఖ్యానించింది.మహిళల శరీరాకృతి బాగుందని వ్యాఖ్యానించడం.. లైంగికంగా సూచించే మెసేజ్ లు పంపించడం లైంగిక వేధింపులతో సమానమని కేరళ హైకోర్టు వ్యాఖ్యానించింది. సహోద్యోగి శారీరక సౌందర్యం గురించి వ్యాఖ్యలు చేయడం, ఫోన్ లో లైంగికంగా సూచించే మెసేజ్ లు పంపడంపై లైంగిక వేధింపులకు సంబంధించిన సెక్షన్స్ కింద నమోదైన కేసులో కోర్టు ఈ విధంగా స్పందించింది.అవును... మహిళల శరీర నిర్మాణం, ఆకృతి గురించి వ్యాఖ్యానించడం.. వాటికి సంబంధించిన మెసేజ్ లు పంపించడం లైంగిక వేధింపులతో సమానమని కేరళ హైకోర్టు పేర్కొంది! మహిళ శరీర నిర్మాణంపై వ్యాఖ్యానించడం, జెండర్ కలర్ తో కూడిన వ్యాఖ్యలు చేయడం వంటివి లైంగిక వేధింపులతో సమానమని హైకోర్టు తీర్పులో వెల్లడించింది. ఈ విషయం ఇప్పుడు ఆసక్తిగా




మారింది.వివరాల్లోకి వెళ్తే... కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు లిమిటెడ్ (కేఎస్ఈబీ) మాజీ ఉద్యోగి అయిన నిందితుడు 2017లో ఫిర్యాదుదారుని శరీరంపై లైంగిక రంగుల వ్యాఖ్యలు చేయడంతో పాటు.. ఆమెకు అనుచిత సందేశాలు పంపించారట. ఇందులో భాగంగా.. ఆ ఏడాది మార్చి 31న వర్కింగ్ హవర్స్ లో లైంగిక ఉద్దేశ్యంతో తన శరీర నిర్మాణంపై వ్యాఖ్యానించాడని ఫిర్యాదుదారు ఆరోపించారు.ఇదే క్రమంలో.. అదే ఏడాది జూన్ 15, 17, 20 తేదీల్లో కూడా ఇలాంటివి మరికొన్ని సంఘటనలు జరిగాయని.. తన ఫోన్ కు అనుచిత ఎస్సెమ్మెస్ లు పంపించారని ఆమె వెల్లడించింది. వాస్తవానికి ఈ తరహా ప్రవర్తన 2013 నుంచే చేస్తున్నట్లు ఫిర్యాదుదారు ఆరోపించింది. దీనిపై కేఎస్ఈబీ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వేధింపులు కొనసాగించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.ఈ సమయంలో.. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడి తరుపు న్యాయవాది వాదిస్తూ... సెక్షన్ 354 ఏ(1)(4), ఐపీసీ 509, కేరళ పోలీస్ యాక్ట్ సెక్షన్ 120(ఒ) ప్రకారం ఆమె చేసిన ఆరోపణలు నేరాలుగా పరిగణించబడవని.. శరీర నిర్మాణాన్ని సూచించే వ్యాఖ్యలను లైంగిక వేధింపులుగా వర్గీకరించలేమని పేర్కొన్నారు.ఈ సమయంలో నిందితుడిపై వచ్చిన ఆరోపణలను విశ్లేషించిన కోర్టు తాజాగా తీర్పు వెల్లడించింది.